భక్తిశ్రద్ధలతో కన్య పూజ



చార్మినార్: సుల్తాన్ షాహి జగదాంబ ఆలయ ప్రాంగణంలో సోమవారం రాత్రి కన్య పూజ భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా 108 మంది కన్యలకు పూజలు నిర్వహించి నోట్ బుక్స్, పెన్సిల్, పెన్నులను అందజేయడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ రాకేష్ తివారీ తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



అబిడ్స్: కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం నిర్వహించారు. 30 ఏళ్ల క్రితం చదువుకున్న కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించి తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రట్నం వాసుదేవరెడ్డి, చరణ్, రవీందర్‌రెడ్డి, గీత, షర్మిల, శాలిని, రామానందయ్య పాల్గొన్నారు.

నియామకం



బోయ నగేష్

చాంద్రాయణగుట్ట: అశ్వయుజ పూర్ణిమ రోజున నిర్వహించే వాల్మీకి మహర్షి జయంతి నిర్వహణ కమిటీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఇన్‌చార్జి బోయ నగేష్ నియమితులయ్యారు. వచ్చే నెల 7న రవీంద్ర భారతీలో ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహించే ఈ వేడుకకు చైర్మన్‌గా పొన్నం ప్రభాకర్ కొనసాగుతుండగా, అధ్యక్షుడిగా నగేష్, మరో 38 మందితో కూడిన వైస్ చైర్మన్లను ప్రభుత్వం సోమవారం నియమించింది. తనకు ఈ బాధ్యత అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు నగేష్ ధన్యవాదాలు తెలిపారు.



పూజల్లో నాగ్‌నాథ్ మాశెట్టి దంపతులు



హోమంలో ప్రముఖ బిల్డర్ కోటిరెడ్డి దంపతులు

పూజల్లో జనగామ మధుసూదన్ గౌడ్ దంపతులు



మాత భగవతి భజన సందర్భంగా డ్యాన్స్ చేస్తున్న గాజుల అంజయ్య, భక్తులు



గుడిమల్కాపూర్‌లో..దేవర శ్రీనివాస్ తదితరులు



నవోదయనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. శివశంకర్, శ్రీనివాస్



సరస్వతి దేవిగా జియాగూడ మహంకాళి

సరస్వతీ నమస్తుభ్యం..!

చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. సోమవారం అమ్మవారిని సరస్వతీ దేవిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి కుంకుమార్చనలు, చండీహోమం, సహస్ర నామార్చనలు నిర్వహించారు. ఆలయాలు, మండపాల వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. – చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం



సరస్వతి దేవిగా మహంకాళేశ్వర అమ్మవారు



సుల్తాన్‌షాహీ జగదాంబ అమ్మవారు



సుల్తాన్‌బజార్‌లో..



క్రాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

నాగులబండలో..



గోల్కొండ కోటలో..



టోలిచౌకీ అక్బర్‌పురాలో..



సరస్వతీ దేవిగా నల్ల పోచమ్మ

గుడిమల్కాపూర్ దుర్గామాత ఆలయంలో..



గోషామహాల్ మార్వాడి సమాజ్ జాగరణలో.. ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయికుమార్



డీఈజీ కార్యాలయంలో..కేఆర్.రాజ్‌కుమార్, భాస్కర్, శాంతారాథోడ్ తదితరులు



వేడుకల్లో గోషామహాల్ బీజేపీ నాయకుడు ఆల పురుషోత్తమ్‌రావు



సీతారాంబాగ్ దత్తాత్రేయ ఆలయంలో.. సిద్దేశ్వర మహారాజ్, ఠాకూర్ గోపాల్ సింగ్, బద్రీనాథ్ సింగ్

సన్మానం

అబిడ్స్: కుల్సుంపురా ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పి.సాయి శ్రీనివాస్‌యాదవ్ ఇటీవల నిర్వహించిన గ్రూప్–1లో ఎంపికై మున్సిపల్ కమిషనర్‌గా అపాయింట్‌మెంట్ ఆర్డర్ పొందిన ఆయనను ఘనంగా సత్కరించారు. సోమవారం నగర ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ జోయల్ డేవిస్, ట్రాఫిక్ డీసీపీ వెంకటేశ్వర్లు, అడిషనల్ డీసీపీ రామ్‌దాస్ తేజ, సౌత్‌వెస్ట్‌జోన్ ఏసీపీ ధనలక్ష్మి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ..పోలీస్ శాఖలో ఎస్ఐగా పనిచేస్తున్న సాయిశ్రీనివాస్ యాదవ్ గ్రూప్–1లో మున్సిపల్ ఆఫీసర్‌గా సెలక్ట్ కావడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కుల్సుంపురా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ ప్రసాద్‌తో పాటు ఇతర అధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు.



సాయి శ్రీనివాస్ యాదవ్‌ను సత్కరిస్తున్న అడిషనల్ కమిషనర్ జోయల్ డేవిస్, డీసీపీ వెంకటేశ్వర్లు

పరామర్శ

సుల్తాన్‌బజార్: సైనస్‌తో బాధపడుతూ కోఠిలోని ఈఎన్‌టీ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగను సోమవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పరామర్శించారు. సోమశేఖర్‌కు అందుతున్న వైద్య చికిత్సలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్ ఆచార్యను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ గోవింద్ నరేష్ మాదిగ, రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజన్ వెంకటస్వామి, జాతీయ రాష్ట్ర అధ్యక్షుడు కార్తీక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోషల్ మీడియా అధ్యక్షుడు అనిల్ మాదిగ పాల్గొన్నారు.

రక్తదానం



గోల్కొండ: రక్తదానం ప్రాణదానంతో సమానం అని కార్వాన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీకాంత్‌యాదవ్ అన్నారు. సోమవారం ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పరిసర ప్రాంతాల వారితో పాటు స్థానిక నాయకులు రక్తాన్ని దానం చేశారు.

మీరాలంమండి అమ్మవారికి పట్టు చీరల తయారీ



చార్మినార్: శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయం ప్రాంగణంలో తయారు చేయిస్తున్న మూడు పోచంపల్లి పట్టు చీరలలో తయారైన ఒక చీరెను సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య, పలువురు ప్రతినిధులు పరిశీలించి పూజలు నిర్వహించారు. మరో రెండు చీరెలను ఈ నెల 30వ తేదీతో పూర్తిచేయనున్నట్లు పోచంపల్లి నేత కళాకారులు సోముల నాగేష్, తండ్లపల్లి శంకరయ్య తెలిపారు. ఈ కార్యక్రమాలో హరిబౌలిలోని బంగారు మైసమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు మల్యాల మధుసూదన్‌యాదవ్, అనంతోజ్ హన్స్‌రాజ్, బుల్లెట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

తమ్ముడి హత్య కేసులో నిందితుడి రిమాండ్

సంతోష్‌నగర్: శుభకార్యానికి ఆహ్వానించలేదనే కోపంతో తల్లితో గొడవ పడేందుకు వచ్చి సోదరుడి హత్య చేసిన కేసులో నిందితుడిని సోమవారం కంచన్‌బాగ్ పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం ఇన్‌స్పెక్టర్ కమల్ కుమార్ వివరాలు వెల్లడించారు. హఫీజ్‌బాబానగర్ బి–బ్లాక్ ప్రాంతంలో నివాసం ఉంటున్న షేక్ ముక్తార్, షేక్ ఈసా అన్నదమ్ములు. షేక్ ఈసాను ఇటీవల బంధువు సలేహా బేగం కుమారుడు నిశ్చితార్థానికి ఆహ్వానించలేదు. దీంతో మనస్తాపానికి లోనైన షేక్ ఈసా తన తల్లి నస్రీన్ బేగంతో పాటు సోదరులు షేక్ ఇషాక్, షేక్ ముక్తార్‌లతో మాట్లాడేందుకు ఈ నెల 27న రాత్రి హఫీజ్‌బాబానగర్‌లోని ఇంటికి వచ్చాడు. అందరూ కలిసి మాట్లాతుండగా కోపోద్రిక్తుడైన షేక్ ఈసా కత్తితో సోదరుడు షేక్ ముక్తార్‌పై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన షేక్ ముక్తార్‌ను చికిత్స నిమిత్తం ఒవైసీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. షేక్ ముక్తార్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు షేక్ ఈసాను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

గోల్కొండ: వరద బాధితులను ఆదుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. సోమవారం ఆయన మొగల్ కా నాలా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో వరదల కారణంగా నష్టపోయిన వారికి ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ జ్యోతితో కలిసి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గంలో బల్దియా అధికారులతో పాటు గోల్కొండ, ఆసిఫ్‌నగర్ రెవెన్యూ కార్యాలయ సిబ్బంది లోతట్టు ప్రాంతాల్లో ఉన్న బస్తీల్లో తిరుగుతూ వరద బాధితుల జాబితాను తయారు చేస్తున్నారన్నారు. ఇళ్ల కూలిన వారితో పాటు ఇంట్లో వరద నీరు వచ్చి గృహ పరికరాలు ఇతర వస్తువులు నష్టపోయిన వారికి ప్రభుత్వం తరపున ఆదుకుంటామన్నారు.



నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఘనంగా ప్రపంచ హృదయ దినోత్సవం



కార్యక్రమంలో డాక్టర్ నైనా జైస్వాల్ తదితరులు

అబిడ్స్: ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంజేమార్కెట్ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వాకథాన్ నిర్వహించారు. ప్రముఖ అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి డాక్టర్ నైనా జైస్వాల్, క్వాలిటీ కేర్ ఇండియా సీఎఫ్ఓ విశాల్ మహేశ్వరీలు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఎంజేమార్కెట్ నుంచి పబ్లిక్‌గార్డెన్ వరకు ఈ వాకథాన్ కొనసాగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంజీవ్‌రావు, డాక్టర్ ఉషా రాణి, డాక్టర్ ఆశీష్ మాథూర్, డాక్టర్ శశికాంత్, డాక్టర్ సంపత్ శుక్ల తదితరులు పాల్గొన్నారు.

'ముదిర' పుస్తకావిష్కరణ

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రాజా వాసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాహితీవేత్త రాజా వాసిరెడ్డి మల్లీశ్వరీ రచించిన 'ముదిర'పుస్తకావిష్కరణ సభ రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ..స్త్రీ ఇతివృత్తంగా గజల్ సంపుటలను తీసుకురావడం ఎంతో అభినందనీయమన్నారు. చరిత్ర పరిశోధకురాలు కోనేరు లక్ష్మీ ప్రమీళకు జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ నాగరాజ్యలక్ష్మి, సంగీత విద్వాంసురాలు వీరపల్లి లక్ష్మీభవాని, రచయిత్రి తంగెళ్ల శ్రీదేవిరెడ్డి, పాత్రికేయురాలు అనురాధ, కవయిత్రి లావణ్య, సంస్థ అధ్యక్షురాలు రాజా వాసిరెడ్డి మల్లీశ్వరీ పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

వైభవంగా ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు

గోల్కొండ/జియాగూడ: ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు క్రమశిక్షణకు మారుపేరు లాంటివారని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. సోమవారం సబ్జీమండిలో ఆర్‌ఎస్‌ఎస్ గోల్కొండ బాగ్ కార్వాన్ నగర్ ఆధ్వర్యంలో విజయ దశమి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగర సంచాలక్ చాట్ల వజ్రలింగం మాట్లాడుతూ.. దేశ సేవలో ఆర్‌ఎస్‌ఎస్ విజయవంతంగా వంద సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. శంకర్, శివరత్నం, నర్సింగ్‌రావు, మల్లేష్, నర్సింగ్‌రావు, నిరంజన్‌బాబు, ప్రణయ్ కుమార్ పాల్గొన్నారు.



వేడుకల్లో విజ్ఞాన్ మోడల్ హైస్కూల్ చైర్మన్ పుల్లారెడ్డి

సబ్జీమండిలో ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో కార్యకర్తలు

గౌలిపురాలో..

గౌలిపురా: దసరా విజయదశమి సందర్భంగా గౌలిపురా కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం (ఆర్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విజ్ఞాన్ మోడల్ హై స్కూల్ చైర్మన్, కరస్పాంటెండెంట్ ఎ.పుల్లారెడ్డి, వి.వినయ్ జీ, ఆదర్శమహేశ్, రూప్‌రాజ్, యాదగిరి, సురేందర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

కొండపై రక్షణ చర్యలు తీసుకోవాలి

చాంద్రాయణగుట్ట: చాంద్రాయణగుట్టలోని చెన్నకేశవ స్వామి ఆలయ కొండపై భారీ వర్షాలకు కిందకు జారుతున్న బండరాళ్లతో ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని పాలక మండలి సభ్యురాలు కె.బబిత కోరారు. మాజీ చైర్మన్ జుర్కీ రాజేందర్ కుమార్‌తో జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, బండ్లగూడ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రాన్ని వేర్వేరుగా అందజేశారు. భారీ వర్షాల కారణంగా బండరాళ్ల కింద మట్టి తడిసి పట్టు కోల్పోయి కింద పడిపోతున్నాయన్నారు. ఆలయ ప్రహరీ కూడా శిథిలావస్థకు చేరుకున్న దృష్ట్యా అభివృద్ధి పనులు చేపట్టేలా చూడాలని కోరారు.



జోనల్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న బబిత



గౌలిగూడలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

శివబాగ్‌లో..



బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. మహిళలు, యువతులు వివిధ రకాల పూలతో అందమైన బతుకమ్మలను తయారు చేసి ఇంటి ముందు ఏర్పాటు చేసి ఆటాపాటలతో సందడి చేశారు.
– చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం





బతుకమ్మలతో మహిళలు



కామాటిపురాలో.. మాచర్ల నరేందర్, పులిపాటి రాజేష్‌కుమార్ తదితరులు



చార్మినార్ ప్రభుత్వ యూనానీ ఆసుపత్రిలో..



భవానీ ఎన్‌క్లేవ్ కాలనీలో..



లాల్‌దర్వాజా ఆలయం వద్ద..



బతుకమ్మ వేడుకల్లో క్లిక్ సంస్థ ప్రతినిధులు



గౌలిపురా డివిజన్‌లో..



స్వాగత వేదికపై నరహరి చారి, శ్రీనివాస్‌గుప్తా, కిషోరకుమార్, నర్సింహా తదితరులు



గాంధీనగర్‌లో..